ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శుక్రవారం | 25 ఏప్రిల్, 2025 | పేజీలు : 06

## ఉగ్రవాద దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** జమ్ము కాశ్మీర్లో పహల్గాంలో పర్యాటకుల మీద ఉగ్రవాదుల దాడికి నిరసనగా భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) అఖిల భారత యువ జన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో నిరసన తెలియజేస్తూ ఊరేగింపుగా వెళ్లి స్థానిక బస్టాండ్ ముందు ఉగ్రవాద దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ దేశ విదేశాల నుండి పర్యాటకులు జమ్మూ కాశ్మీర్ వెళ్లి పర్యాటక స్థలాలను పరిశీలిస్తున్న సమయంలో సైనిక దుస్తులతో వచ్చి పర్యాటకుల పైన కాల్పులు చేసి చంపడం తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. మరణించిన వారికి ఈ సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యులు పేర బోయన పెంటయ్య, సిపిఐ మండల కార్యదర్శి కలేపల్లి మహేందర్, మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, మండల కార్యవర్గ సభ్యులు బంగారి, బాలకిషన్, ముఖ్యర్ల పెంటయ్య, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి ఆరే పుష్ప, అటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కళ్లెం సిద్ధులు, పాకల పాటి రాజు, అనంతుల నర్సింహ్మా, శంకర్, ఇస్తారి, అరవింద్ శ్రీనివాస్, చందు నాయక్ పాల్గొన్నారు.

## పెరవీతో డిప్యూటేషన్‌పై వచ్చిన

# మహిళా అధికారితో పరేషాన్!

- పానగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దండం పెట్టకపోతే తిట్ల దండకాలే
- సిబ్బందికి, ఎఎన్ఎంలకు తలనొప్పిగా మారిన ఆధికారి తీరు
- హాజరు రిజిస్టర్‌లో వైట్నర్ పెట్టి సంతకాలు
- జిల్లా మెడికల్ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న వైనం
- డిప్యూటేషన్లు క్యాన్సిల్ చేయాలని కలెక్టర్ ఆదేశించినా పట్టించుకోని వైద్యశాఖ అధికారులు



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి:** ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓ అధికారినీ తీరుతో గ్రూప్ తగాదాలు మొదలయ్యాయి. ఎన్నో ఏళ్ల తరబడి రోగులకు వైద్య సేవలు అందిస్తున్న నల్లగొండలోని పానగల్ అర్బన్ హెల్త్ సెంటర్ ఎన్నడూ లేని విధంగా వివాదాలకు నిలియంగా మారుతుంది. అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభమైన నాటి నుంచి ఎంతోమంది మెడికల్ అధికారులు ఇక్కడ పనిచేసి బదిలీ అయినా వైద్య సేవలో మాత్రం ముందు వరుసలో నిలిచారు. గత ఆరు నెలల క్రితం వరకు సెంటర్ కు ఎంతో పేరుంది. అక్కడ పని చేసే సిబ్బందికి పొరపొచ్చాలు ఉన్నా కానీ పట్టించుకోకుండా ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగారు. కానీ ఏమైందో ఏమో గత ఆరు నెలలుగా పానగల్ అర్బన్ హెల్త్ సెంటర్ లో వివాదాలు మొదలయ్యాయి. ఇటీవల డిప్యూటేషన్ పై వచ్చిన ఓ అధికారిని తీరు వల్ల ఉన్నతాధికారులు సైతం ఇంత కాలం కష్టపడి సెంటర్ కు పేరు తెచ్చే విధంగా పని చేసిన సిబ్బంది, ఏఎన్ఎంలపై మాటల దాడి చేయడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. శుక్రవారం పానగల్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను సందర్శించిన మెడికల్ విభాగంలోని ద్వితీయ స్థాయి జిల్లా అధికారి గతంలో ఎన్నడూ లేని విధంగా ఇబ్బంది, ఏ ఎన్ ఎం లపై ఇటీవల డిప్యూటేషన్ పై వచ్చిన అధికారిని మాటల విని గతంలో తాను విసిటింగ్ వచ్చిన సందర్భంలో ఎన్నడూ లేని విధంగా సిబ్బందిపై గుర్రుగా ఉండి కఠిన పద జాలంతో తిట్టడం చర్చనీయాంశంగా మారింది. ఇకపోతే హాలియాలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పర్యటించి ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సమయంలో జిల్లాలో మెడికల్ విభాగంలో ఉన్న డిప్యూటేషన్లను అన్నింటిని క్యాన్సిల్ చేయాలని మెడికల్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశించినా కానీ నేటికీ మెడికల్ విభాగంలో డిప్యూటేషన్లను క్యాన్సల్ చేయడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**మోనార్క్‌గా వ్యవహరిస్తున్న అధికారిని :**

జిల్లా కేంద్రంలోని పానగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇటీవల డిప్యూటేషన్ పై వచ్చిన అధికారిని సెంటర్లో మోనార్క్ గా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తాను చెప్పిందే వేదం.. తాను చేసినదే శాసనం అన్నట్లు ఆమె తీరు పట్ల సెంటర్లో పనిచేస్తున్న సిబ్బంది, ఏఎన్ఎంలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత 30 ఏళ్లుగా వైద్య శాఖలో పనిచేస్తున్న ఆమె ఎక్కడ పని చేసినా కానీ అక్కడ నుంచి వివాదాలతోనే బదిలీ కావడం గమనార్హం. సదరు అధికారిని సెంటర్ కు ఉదయం 9 గంటలకు రావాల్సి ఉండగా 11:30 గంటలకు వచ్చి అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు పెట్టి విసిటింగ్ పేరుతో ఎక్కడో ఓ చోట అంగన్వాడి సెంటర్లో ఫోటోలు దిగి ఇంటికి వెళుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆమెకు అనుకూలంగా వ్యవహరించే సిబ్బంది, ఏఎన్ఎంలతో అంట కాగుతూ మిగతా సిబ్బందిని ఇబ్బందులకు గురిచేస్తుండడం ఆమెకు ఆ శాఖలో చేరిన నాటి నుంచే వెన్నతో పెట్టిన విద్య గా గతంలో ఆమెతో పని చేసిన వారు పేర్కొంటున్నారు. మెడికల్ ఆఫీసర్ అయినా.. (మిగతా 5లో)

## భూమి కలిగిన ప్రతి రైతుకూ 'భూదార్'

### నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/చండూరు/మునుగోడు :** భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన చట్టమే భూ భారతిచట్టమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భూ భారతి చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో భాగంగా గురువారం కలెక్టర్ జిల్లాలోని మునుగోడు, చండూ రు మండల కేంద్రాలలో భూ భారతి చట్టం 2025పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎంఎల్‌సి నెల్లికంటి సత్యంతో కలిసి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణి చట్టంలో అనేక సమస్యలను రైతులు, అధికారులు ఎదుర్కొన్నారని అన్నారు. వాటన్నింటిని తొలగించి ధరణి స్థానం లో కొత్త చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం అందరితో ఆలోచించి భూ భారతి చట్టాన్ని తెచ్చిందని అన్నారు. భూ భారతి చట్టం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని అన్నా /రు. అసైన్డ్ భూముల రెగ్యులరైజేషన్ ,సాదా బైనామాల సమస్యల పరిష్కారం , సరిహద్దుల వివాదాల పరిష్కారం , మ్యుటేషన్ ,రిజిస్ట్రేషన్ తదితర అన్ని సమస్యలకు పరిష్కారం ఇస్తుందని అన్నారు. అసైన్మెంట్ భూములన్నింటికి భూ భారతిలో రెగ్యులరైజ్ చేయడానికి అవకాశం ఉందని అన్నారు. ఈ వెసులుబాటు ధరణిలో ఉండేది కాదని అన్నారు. అసైన్మెంట్ ద్వార వచ్చిన భూములను అమ్మడం, కొనడం చేయవద్దని కోరారు. ధరణిలో కొన్ని భూములు పిఓబిలో ఉండేవని పిఓబిలో ఉన్న భూముల పరిష్కారానికి సిసిఎల్ఏ వరకు వెళ్లాల్సి వచ్చేదని వెళ్లిన 14నెలల తర్వాత ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌కు పిఓపి క్లియరెన్స్ అధికారం ఇచ్చినప్పటికి ఎంతో మంది రైతులు ఇబ్బందులు పడడారన్నారు. ఒక్కో సారి సర్వే నెంబర్ మొత్తం పిఓబిలో ఉండిపోయోదని సబ్ డివిజన్ సమస్యలు వచ్చిన సర్వే నెంబర్ మొత్తం పిఓబిలో ఉండేదని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఉండే భూముల సమస్యలను సైతం భూ భారతిలో పరిష్కరించేందుకు అవకాశం ఉందన్నారు. రికార్డులను సవరించే వెసులుబాటు ఉందన్నారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం , డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో శ్రీదేవి, చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,తహసీల్దారు దశరథ , నరేష్ , మున్సిపల్ కమీషనర్ లతా , ఎంపిడిఓ యదగిరి , శాంతకుమారి, రెవిన్యూ అధికారులు , ప్రజా ప్రతినిధులు , రైతు సంఘాల నాయకులు , రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలి

### ఎస్‌పి శరత్‌చంద్ర పవార్

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ లకు పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ సూచించారు.గురువారం నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్మర్డ్ రిజర్వు విభాగంలో పనిచేస్తున్న ఏడుగురు కానిస్టేబుల్ లకు , హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ వారి కి పట్టీలు లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, తమకు అప్పగించిన విధులు క్రమ శిక్షణతో బాధ్యతతో పని చేయాలని అన్నారు.అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏ. ఆర్ డీఎస్పీ శ్రీనివాస్,అడ్మిన్ ఆర్.ఐ సంతోష్ పాల్గొన్నారు.



# ఉగ్రవాద దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు

**ప్రజాపక్షం/మోత్కూర్ :** మతం ముసుగులో పర్యట కులపై జరుగుతున్నఉగ్రవాద దాడులను సిపిఐ, సిపిఐ ఎం మండల కమిటీలు వేర్వేరుగా గురువారం ప్రకట నలో తీవ్రంగా ఖండించారు. ఈ దారుణ ఘటనలో 26 మంది భారతీయ పౌరులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, సిపిఐ ఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు అన్నారు. మతం ముసుగులో ఇలాంటి కిరాతక చర్యలకు పాల్పడే వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహ రించాలని డిమాండ్ చేశారు. పహల్గావ్ ఘటన దేశ ప్రజలనే కాక ప్రపంచ దేశాలను సైతం కలచివేసింది అన్నారు. ఇది హేయమైన చర్యగా వారు అభిమానిం చారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబా లకు సిపిఐ, సిపిఐ ఎం పార్టీలు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్‌పి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** జిల్లా ప్రధాన న్యాయమూ ర్తిగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీ శారదను కోర్టు సముదాయంలో గురువారం జిల్లా ఎస్‌పి కె నరసింహ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కోర్టు క్యాలండర్ నంబర్, కేసు ట్రైయల్స్, లోక్ అదాలత్ నిర్వహణ, కేసుల్లో నేరస్తు లకు శిక్షల అమలుతో పాటు పలు అంశాలపై చర్చిం చారు. కోర్టు అధికారులు పోలీసుల సమన్వయంతో పని చేసి త్వరితగతిన కేసులు పరిష్కారం చూపాలని కోరారు.

# ఎఐవైఎఫ్ జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** మున్సిపల్ కేంద్రంలో ఏఐవై ఎఫ్ అఖిల భారత యువజన సమాఖ్య యాదాద్రి పట్టణ కేంద్రంలో జరిగే జిల్లా రెండవ మహాసభలు జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండూరు వెంకటేష్ మహాసభల కరపత్రం ఆవిష్కరిం చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ఉద్యోగ అవకాశాల మెరుగు కోసం, స్థానిక యువతకు పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా లోని 17 మండలాల నుండి యువత అధిక సంఖ్యలో పాల్గొని మహాసభ లను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి. భాస్కర్, బి.సాయి తేజ, డి.మనో హర్, రాఘవ్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# గుర్తింపు లేని పాఠశాలపై కరపత్రం విడుదల



**ప్రజాపక్షం/మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని గుర్తింపు లేని శ్రీ చైతన్య పాఠశాలను తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం నాడు కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ఉప్పల శాంతి కుమార్ బుర్ర అనిల్ కుమార్ మాట్లాడుతూ గుర్తింపులేని పాఠశా లల్లో విద్యను కొనసాగించడం విద్యార్థుల భవిష్య త్తును ప్రమాదకరమన్నారు. మోత్కూర్ మండలం లోని చుట్టుపక్కల తల్లిదండ్రులు తమ పిల్లలను ఇటు వంటి గుర్తింపు లేని సంస్థలలో చేర్పించరాదని తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం తల్లిదండ్రులకు సూచించారు. ఇప్పటికే ఒక అకాడమీ కేర్ పేరిట విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే సందర్భం ఉన్నప్ప టికీ ఇలాంటి విషయాలపై అధికారులు గమనించక పోవడం విచారకరం అన్నారు. శ్రీ చైతన్య పాఠశా లలు పై పలుమార్లు ఉన్నత అధికారులు దృష్టికి తీసు కువెళ్లిన ఫలితం లేదా కనిపించడం లేదని వారు తెలి పారు. గుర్తింపు లేని పాఠశాలపై వెంటనే డిఇఓ స్పందించి చట్టపరిమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిప్పలపల్లి చరణ్, జిల్లా రాకేష్, చందు పాల్గొన్నారు.

# దక్షిణ భారత్‌లో మరో కుంభమేళగా బిఆర్‌ఎస్ రజతోత్సవ సభ



**ప్రజాపక్షం/సూర్యాపేట:** దక్షణ భారత్‌లో మరో కుంభమేళగా బిఆర్‌ఎస్ రజతోత్సవ సభ జరగనుం దని మాజీ ఎంపి, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు బడు గుల లింగయ్య యాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27న ఎల్కతుర్తిలో జరగనున్న బిఆర్‌ఎస్ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మాజీ సిఎం కెసిఆర్ మాటల కోసం యావత్ తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నార న్నారు. 14ఏళ్ళ ఉద్యమం చేసి పదేళ్ళపాటు చేసిన అభివృద్ధిని 16నెలలు ప్రతిపక్షంలో ఉన్న బిఆర్‌ఎస్ పార్టీ మాత్రం ప్రజల కోసమే పని చేస్తుందన్నారు. సూర్యాపేట జిల్లా నుండి 40వేల మందిని సభకు తర లించేందుకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటే శ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మాజీ ఎంపిపి నెమ్మాది భిక్షం, మాజీ జెడ్‌పిటిసి జీడి భిక్షం, నాయకులు బొమ్మగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు మే నెల అంతా సెలవులు ఇవ్వాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** అంగన్వాడీ కేంద్రాలకు తీవ్రమైన వేసవి కాలంను దృష్టిలో ఉంచుకొని మే నెల అంత సెలవులు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్య దర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మేల నెల అంత సెలవు ఇవ్వాలని కోరుతూ గురువారం జిల్లా పరిపాలన అధికారికి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీచర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొలిశెట్టి భాస్క రమ్మతో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగ న్వాడీలకు ఒక్కపూట సెలవులు ప్రకటిస్తూ జీవోను సర్క్యులర్ విడుదల చేయడం పట్ల సిఐటియు తర పున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఐసిడిఎస్ మంత్రి సీతక్క హామీ ఇచ్చినట్లుగా అంగన్వాడీ కేంద్రాల్లో మమే నెల అంత సెలవు ఇవ్వాలన్నారు. ఇప్పటికే ఎండలు తీవ్రంగా ఉండడంతో రాష్ట్ర వ్యాప్తంగా సన్ స్ట్రోక్‌తో జనం పిట్టల్లా చనిపోతున్నారని, పసి పిల్ల లను అంగన్వాడీ కేంద్రాలకు తీసుకునిపోయి కేంద్రా లాకు నడపటం పసి పిల్లల ప్రాణాలకు ప్రమాదమ న్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మామిడి వసంత, మంజుల దేవి, ఆయా మామిడి దుర్గమ్మ పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ రజితోత్సవ సభను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/మోత్కూర్ :** వరంగల్లో ఈనెల 27న జరగనున్న బిఆర్‌ఎస్ రజితోత్సవ సభను జయప్రదం చేయాలని టిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ కోరారు. మండలంలోని పనకబండ గ్రామంలో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లా డుతూ రైతు ఉత్సవలను కేవలం ఒక ఆత్మీయ సమావేశం కాదని ఇది బిఆర్‌ఎస్ పార్టీ 25 ఏళ్ల ప్రజా పరిరక్షణ యాత్రకు ప్రతికని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త ప్రతి గ్రామ శాఖ ఇదే భావనతో ముందుకెళ్లాలని ఆయన పిలుపుని చ్చారు. కార్యకర్తలు ఒక్కొక్కరు పార్టీ సైనికులుగా వ్యవహరిస్తే రాష్ట్రవ్యాప్తంగా టిఆర్‌ఎస్ ప్రభావం మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సభ టిఆర్‌ఎస్ సాధించిన విజయాలను ప్రదర్శించే వేది కగా నిలుస్తుందని టిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభి వృద్ధి పనులను ప్రజల కోసం పోరాడిన ఘట్టాలను వెల్లడించి పార్టీ గొప్పతనాన్ని ప్రజల హృదయాల్లో నిలిచే గొప్ప అవకాశంగా ఉన్నందున కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పార్టీ శక్తిని రాష్ట్ర ప్రజలకు తెలియజేయా వలసిన బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఎంతో బాధ్యత ఉందన్నారు. ఈ సమా వేశానికి గ్రామ శాఖ అధ్యక్షుడు లోతుకుంట స్వామి అధ్యక్షత వహించిన సమావేశంలో మాజీ సర్పంచ్ బత్తిని తిరుమలేష్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బత్తిని మహేష్, బిఆర్‌ఎస్‌వై యూత్ మండల ప్రధాన కార్యదర్శి బోటిక్, ధనంజయ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొన్నబోయిన మచ్చగిరి పాల్గొన్నారు.



# బొడ్రాయి పండుగకు హాజరైన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/సంస్థాన్‌నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మె ల్సీ నెల్లికంటి సత్యం హాజరయ్యారు. సర్వేల్ దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ సత్యానికి ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.గాలయ్య, సిపిఐ మండల కార్య దర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, మాజీ సర్పంచ్ కట్టెల భిక్షపతి, పల్లె మల్లారెడ్డి, ఏఐవైఎఫ్ మండల నాయ కులు నరేష్, గడ్డం యాదగిరి, కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి, రాజు, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్, బేకరీలకు జరిమానా



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** రెస్టారెంట్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బేకరీల నిర్వాహకులు వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదా ర్థాలు అందించాలని మున్సిపల్ శానిటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీని వాస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పలు రెస్టారెంట్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్, బేకరీలను తనిఖీ చేసి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని డిమార్ట్ సమీపంలోని కావేరి రెస్టారెంట్‌లో చికెన్, మాంసం నిల్వలు మూతలు లేకుండా ఫ్రిజ్‌లో పెట్టి వినియోగిస్తున్నట్లు గుర్తించి రూ. 5వేల జరిమానా విధించారు. అనంతరం దిల్ కుష్ బేకరీలో పరిస రాలు అపరిశుభ్రంగా ఉండడంతో రూ. 500, గాయత్రి ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో నిల్వ ఉన్న అన్నం ఫ్రిజ్‌లో దానిని ఫాస్ట్ ఫుడ్ చేసి విక్ర యిస్తుండడంతో రూ. 1000, స్పైసీ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వారికి రూ. 1000చొప్పున జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మస్తాపురం సురేష్, సిబ్బంది బాషమియా, యాదగిరి, మల్లయ్య పాల్గొన్నారు.

# పాకిస్థాన్ దిష్టిబొమ్మ దగ్ధం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** జమ్మూ కాశ్మీర్లోని పేహల్గావ్ ప్రాంతంలో పాకిస్తానీ ఉగ్రవాదులు, హిందువులు భారతీయాయులపైన జరి పిన మరణహోమానికి నిరసనగా పాకిస్తాన్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్య క్షుడు కొక్కొండ లక్ష్మి నారాయణ, సీనియర్ నాయకులు కందు కూరి చెల్మయ్య, జిల్లా నాయకులు ధ్యానబోయిన సత్యనారాయ ణలు మాట్లాడుతూ టెర్రరిస్టులు, టూరిస్టులపైన చేసిన ఉగ్ర దాడి చాలా గోరమని,దాడి చేసినప్పుడు ఏ దేశం, ఏ కులం, అని చూడ లేదు అని హిందువులను మాత్రమే టార్గెట్‌గా చేస్కొని చంపారని తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, జిల్లా నాయకులు దొంకెన రాజు గౌడ్, బీజెవైఎం జిల్లా కార్యదర్శి మేకల పాండు, గిరిజన మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి మలోత్ రమేష్ నాయక్, నాయకులు భానోత్ శంకర్ నాయక్, చాంద్ పాషా, చిలు కూరి రమేష్, గోన కృష్ణ, కందుకూరి వేణు పాల్గొన్నారు.





## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన భూపతి సాలయ్య బుధవారం మరణించారు. నిరుపేద కుటుంబానికి అంత్యక్రియల అవసరార్థం మల్కాపూర్ గ్రామానికి చెందిన కొడారి లతా మల్లేష్ యాదవ్ రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని గ్రామస్థుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల బాలయ్య, తోడేటి వెంకటేష్, భూక్యా రవీందర్ నాయక్, లచ్చిరాం, మోతి రాం, నరసింహులు, నరసయ్య, రఘు, ఆనంద్ చారి, శ్రీనివాస్, శ్రీరాములు పాల్గొన్నారు

## పోషకాహార కిట్లు పంపిణీ



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** గర్భిణిస్త్రీలు సరైన పోషకాలతో కూడిన. సమతులాహారం తీసుకుంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని భారత ఆహార సం స్థ సీనియర్ అధికారి కృష్ణవేణి సూచించారు.భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ పక్షంలో భాగంగా గురువారం పట్టడంలోని రామగిరి లో గ ల అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పోషకాహార కిట్లు పంపిణీ చేసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ భారత ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం ద్వారా పీఎం పోషణ్ లో భాగంగా పంపిణీ చేస్తోన్న బలవర్ధక బియ్యం ద్వారా సూక్ష్మ పోషక లోపాలను నివారించవచ్చన్నారు. అనంతరం పిల్లలకు పళ్లు , ఇతర తినుబండారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు ఆదిమల్ల శంకర్, ఉద్యోగులు సునంద , సతీష్ రెడ్డి , అంగన్వాడీ కేంద్ర నిర్వాహకురాలు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై అవగాహన సదస్సులు

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో రామోజీ నాయక్ తండా, ధర్మారం గ్రామంలో జై బాపు, జై బీమ్, జై సంవిధాన్, కార్యక్రమం సందర్భంగా పాదయాత్ర నిర్వహించి రాజ్యాంగం పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఓబీసీ జిల్లా నాయకులు దేవరుప్పుల ఐలయ్య, సీనియర్ నాయకులు ఎలగల వెంకటేష్, మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు, పట్టు నాయక్, మండల నాయకులు వెంకటేష్, శివ నాయక్, రాములు, సురేందర్, లకావత్ రాజు, పరశరములు, మాతృ నాయక్, చందర్, రవీందర్, వళ్ళపు రమేష్, గోగులోత్ రాజు పాల్గొన్నారు.



# పిటిఐలను విధుల్లోకి తీసుకోవాలి

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** తెలంగాణ సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న పార్టైం ఇన్స్ట్రక్టర్లు పిటి ఐ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలగూరి కృష్ణ , బొమ్మగాని రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత మూడు నెలల క్రితం 28 రోజుల సమ్మె చేసిన పిదప మంత్రుల బృందంతో సమగ్ర శిక్షా సంఘం నేతల మధ్య జరిగిన సమ్మె విరమణ ఒప్పందాలలో ఒకటైన సమగ్ర శిక్షా ఉద్యోగులు అయిన కళా, వృత్తి, వ్యాయా మ కంప్యూటర్ ఉపాధ్యాయుల పార్ట్ టైం ఇన్స్ట్రక్ట ర్ల కు 12 నెలల వేతనం అమలు చేయాలని కోరారు. గురువారం సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ వి. నరసింహారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షలో భాగమైన డీపీఓ,ఎంఆర్సీ, సీఆర్సీ, ఐఈఆర్సీలలో పనిచేసే అందరు ఉద్యోగులను తాత్కాలికంగా మూడు రోజుల పాటు తొలగించి మళ్లీ రీ ఎంగేజ్ చేయాలని ఉత్తర్వులు ఇచ్చిన ప్రభుత్వం కేవలం ఉన్నత పాఠశాల స్థాయిలో పనిచేసే వ్యాయామ, వృత్తి, కళా విద్య , కంప్యూటర్ ఉపాధ్యాయులను భవిత కేంద్రాలలో చేసే కేర్ గీవర్ వాలంటీర్ సీజీవీ లను విస్మరించడం బాధాకరమన్నారు. ఒకవేళ వీరి రీ ఎంగేజ్ పాఠశాల ప్రారంభమయ్యే ఆలస్యం ఐతే ఈ రెండు నెలల కాలంలో నిర్వహించే బడిబా ట ఉపాధ్యాయ శిక్షణకు ఆటంకం కలుగుతుంది. అదే విధంగా వీరికి ఉపాధి లేక కుటుంబ పోషణ భారమై తీవ్ర మానసిక వేదనకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు.

# మేడేను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** కార్మిక దినోత్సవమైన మే1 న జరిగే మేడేలో కార్మికులు పెద్దెత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని ఇందిరాభవన్‌లో జరిగిన మేడే సన్నాహక సమావేశంలో నాగన్నగౌడ్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ రంగాలకు చెందిన కార్మికులు మేడేలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అలాగే మే 6న సూర్యాపేట జిల్లాలో జరిగే అల్ ట్రేడ్ యూనియన్ల సదస్సుకు ఐఎన్‌టియుసి అనుబంధ కార్మిక సంఘాలు తరలిరావాలని పిలుపునిచ్చారు. మేడే నాడు అనుసరించాల్సిన అంశాలపై కార్మిక నాయకులకు దిశానిర్ధేశం చేశారు. ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు చిట్యాల అమర్‌నాద్ రెడ్డి, మేళ్ళచెర్వు ముక్కంటి,పాశం రామరాజు,గల్లా వెంకటేశ్వర్లు,బెల్లంకొండ శ్రీనివాస్,సలిగింటి జానయ్య,యడవెల్లి వీరబాబు,చప్పిడి సావిత్రి,గడ్డం వెంకటమ్మ,గోపి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభ విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్:** ఈనెల 27న వరంగల్లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ,మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ లు అన్నారు, గురువారం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామాల్లో ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు ఒక సైనికుల కదిలి ఎల్కతుర్తి సభకు తరలి రావాలని మండలంలోని ముఖ్య నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొంతకాలంలోనే రాష్ట్రం పురోగతిపాలైందని అన్నారు, ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ , మాజీ జడ్పీటీసీ శ్రీమతి సూర్య భాషా నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, కొత్తపల్లి పి.ఏ.సి.యస్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బి.ఆర్.యస్ నాయకులు బానవాత్ బాబురావు నాయక్, బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్, భిక్ష్యా నాయక్,,మాజీ మండల అధ్యక్షుడు బీవీ రమణ రాజు,ప్రధాన కార్యదర్శి నాగేండ్ల వెంకట్ రెడ్డిపాల్గొన్నారు.

# తల్లిదండ్రుల రుణం తీర్చలేనిది



**ప్రజాపక్షం/ హాలియా:** తల్లిదండ్రుల రుణం ఏమిచ్చిన ఎంత సేవ చేసినా తీర్చలేనిదని కొత్తపల్లి జిహెచ్ఎం దాస వెంకన్న అన్నారు. గురువారం కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైతిక విలువలు మృగ్యమవుతు,సమాజం లో కనీస విలువలు కనుమరుగవుతున్న తరుణంలో ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. విద్యార్థులను మంచి నడవడిక వైపు నడిపించడం లో ఈ పాఠశాల ఉపాధ్యాయులు సఫలీకృతం అయ్యారని చెప్పారు. కొత్తపల్లి పాఠశాల ఉపాధ్యాయులు. సర్కారు బడి చల్లని అమ్మ వడి అనే వాక్యాన్ని నిజం చేస్తూ, ఎన్నో వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తూ పాఠశాలను అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఆ క్రమం లోనే తల్లిదండ్రులకు పాదపూజ అనే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు తల్లిదండ్రుల గొప్పతనాన్ని, సమాజంలో పాటించవలసిన విలువలను, అమ్మ నాన్నలు బిడ్డల కోసం పడే ఆరాటాన్ని గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని కొనియాడారు.తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి దాతలుగా ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. జె. నిర్మల, ఉపాధ్యాయులు మాధవి, దివ్యలక్ష్మి, సరిత, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అడ్వకేట్ అమెండ్మెంట్ బిల్లు 2025 వెంటనే రద్దు చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అడ్వకేట్స్ అమెండ్మెంట్ యాక్ట్ 2025ను వెంటనే రద్దు చేయాలని సీనియర్ న్యాయవాది నల్లగుంట్ల అయోధ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బార్ అసోసియేషన్ కార్యాయంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి మారపాక వంకన్న ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు అధ్యక్షతన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అమెండ్మెంట్ యాక్ట్ 2025 అడ్వకేట్స్‌కు వ్యతిరేకంగా ఉందన్నారు. న్యాయవాదుల అభిప్రాయాలను సేకరించిన తరువాతనే బిల్లును ప్రవేశ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) సీనియర్ నాయకులు మోదుగు వెంకట్ రెడ్డి, గాదే వెంకటరెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.

## స్వర్ణభారతి ట్రస్టు మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ స్వర్ణభారతి ట్రస్టు చేస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ తహసిల్దార్ వాజీద్ అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన హైటెక్ చలివేంద్రం వద్ద దాతలు పందిరి సత్యనారాయణ, షర్మిల 31వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి సహకారంతో మండుటెండలో వెళ్లే పాదచారులకు చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు దాతలు ముందుకు వచ్చి చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గరిణే శ్రీధర్, చారుగండ్ల రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, యాదా సుధాకర్, గునుగుంట్ల సాయి, వెంకటరమణ, సుధాకర్, శ్రీనివాసరావు, హైమావతి, రంగారావు, సురేందర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల కోర్టు విధులు బహిష్కరణ

**ప్రజాపక్షం/కోదాడ:** జమ్ముకాశ్మీర్‌లో పహల్‌గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ గురువారం కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపి, ఉగ్రదాడుల్లో మరణించి వారికి నివాళులర్పించారు. ఈసందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఆకారణంగా అమాయక టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి చేయడం దారుణమని అన్నారు. ప్రశాంత జమ్ముకాశ్మీర్‌లో పెరిగిన టూరిజంను దెబ్బతియడానికి ఉగ్రవాద మూకలు వికృతంగా వ్యవహరించారని అన్నారు. ఉగ్రవాదుల దాడులలో మరణించిన మృతులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఉయ్యాల నర్సయ్య, నయీమ్, కొడూరి వెంకటేశ్వరరావు, బండారు రమేష్, మేకల వెంకటరావు, పాలేటి నాగేశ్వరరావు, రంగారావు, రంజాన్‌పాషా, శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధిహామీ సిబ్బందికి సన్మానం

ప్రజాపక్షం/తుర్కపల్లి : పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా తుర్కపల్లి మండలంలో ఉపాధిహామీ పథకం అమలులో 2024/2025 ఆర్థిక సంవత్సరంలో కూలీలకు అత్యధిక పనిదినాలు కల్పించిన ఫీల్ అసిస్టెంట్‌లను మండల అధికారులు ఘనంగా నిర్వహించారు. వీరిలో తుర్కపల్లి మండలంలోని గోపాల్‌పూర్ ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్దేమర్రి మహేష్, ఎక్కువ కుటుంబాలకు 100 రోజుల పనులు కపించిన తిరుమలపూర్ ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ హుస్సేన్, టెక్నికల్ అసిస్టెంట్ జ్యోతిలను ఎంపీడీఓ జాన్సీ లక్ష్మీ భాయ్ శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లింగంపల్లి నర్సయ్య, ఈసీ సింగమల్ల యశోద, టీఏ జ్యోతి, చంద్ర శేఖర్, భాస్కర్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్స్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతిపై రైతులకు అవగాహన

ప్రజాపక్షం/వేములపల్లి: భూభారతి పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తహసిల్దార్ పుష్పలత తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సల్కునూరు క్రాస్ రోడ్డు దగ్గర ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో ఈరోజు ఉదయం 11 గంటలకు భూభారతి పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు ఈ కార్యక్రమానికి ఎంపీ రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో పాటు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ లు పాల్గొని ఇప్పటివరకు ధరణిలో జరిగిన వైఫల్యాలను ఏ విధంగా ఎదుర్కోవాలి అనే సమస్యపై సమగ్ర సమాచారం ఇవ్వనున్నట్లు తెలిపారు, ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకొని సూచించారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఆటపాట

ప్రజాపక్షం/ఎర్రవల్లి: మాదకద్రవ్యాల వాడకుండా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజలకు తమ పాటల ద్వారా డప్పు కొడుతూ అవగాహన కల్పించారు. గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల తిమ్మాపూర్ గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ అలీవుద్దీన్ సారథ్యంలో తెలంగాణ సాంస్కృతిసారథి ప్రభుత్వ కళాకారుల అధ్యక్షులు రాహుల్ నేతృత్వంలో మాదకద్రవ్యాల నిర్మూలన, బాలకార్మిక నిర్మూలన అంశంపై పరిసరాల పరిశుభ్రత పై సీజనాల వ్యాధులకు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు రమాదేవి, ప్రసాద్, హజరత్, భూపతి, కవిత, కేశవులు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ పునర్నిర్మాణ కమిటీ రద్దు

ప్రజాపక్షం/భువనగిరి : భువనగిరి పట్టణంలోని శ్రీ సీతా రామాంజనేయ సహిత సంతోషిమాత దేవాలయ పునర్నిర్మాణ కమిటీని రద్దు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ శాగంటి సురేష్ ప్రకటించారు. గురువారం ఆలయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయం భక్తుల సహాయ సహకారాలతో అద్భుతంగా రూపుదిద్దుకున్న విషయంలో భక్తుల సహకారాన్ని అభినందిస్తూ ఆలయం భవిష్యత్తు కార్యాచరణ అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు ఆలయ కమిటీ ఉన్నందున పునర్నిర్మాణ కమిటీని రద్దు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తీర్మానించారు. భవిష్యత్తులో ఆలయంలో జరిగే నిర్మాణాలు అన్ని కూడా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలియజేశారు. భక్తులు ఆలయానికి ధన, వస్తు రూపేనా ఇచ్చే కానుకలు ఆలయ కమిటీ సభ్యులను,



లేక ఈవోకి సంప్రదించి ఇవ్వవలసినదిగా కమిటీ సభ్యులు కోరారు. ఈ సమావేశంలో ఆలయ పురోహితులు వెంకటేశ్వర్లు, వినయ్ శాస్త్రి, ఆలయ ధర్మకర్తలు నాగారం శంకర్, పల్లెపాటి రామాంజనేయులు, వడిచర్ల మల్లేష్ యాదవ్, గుర్రం ప్రమీల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేను ఇక్కడే ఉంట మీ దరఖాస్తులను పరిశీలిస్తా : శ్రీనివాస్



ప్రజాపక్షం/మానవపాడు: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం గురువారం మండల ఎమ్మార్వో జ్యోస్న శ్రీనివాస్ ప్రజా సమస్యల పరిష్కారమే వడ దెబ్బలు తగలకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు అనే ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మాట్లాడుతూ మన మండలానికి అన్ని గ్రామాల ప్రజలు వివిధ రకాల సమస్యలు, పనులు భూమి రిజిస్ట్రేషన్ కులం ఆదాయ ధ్రువీకరణ పత్రాల కొరకు దరఖాస్తులు చేసుకోవడానికి వచ్చే ప్రజలకు ముఖ్యమైన విషయం నేను ఇక్కడే ఆఫీస్ లో ఉంటాను మీ పనులు పెండింగ్ లేకుండా చూస్తాను గనుక ఈ రెండు నెలలు ఎండల తీవ్రత అధికంగా ఉంటున్నాయి. గనుక మండల ఎమ్మార్వో కార్యాలయానికి వస్తున్న వారికి ప్రాముఖ్యమైన విన్నపం మీరు ఇంటికి పదేపదే తిరుగకుండా ఇంటి దగ్గర నుండి బయలు దేరేట్టుడు మొదట చెక్ చేసుకోవాల్సిన పని అన్ని దరఖాస్తు కాగితాలు ఉన్నాయా లేదా మీ వెంట చల్లదనాన్ని ఇచ్చే మెత్తని క్లాత్ ఉందా లేదా అని చెక్ చేసుకోవాలి ఉదయం ఆఫీస్ కు తొందర వచ్చి పనులు ముగించుకొని ఎండ అధికం అయ్యేలోపు మీరు మీ గృహాలకు చేరుకోవాలని కోరుకుంటు న్నాను. మరో ప్రాముఖ్యమైన విన్నపం మా సిబ్బంది ఆర్ఐ గార్దావర్ లు సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు రికార్డ్ అసిస్టెంట్లు అటెండర్లు ఎవరైనా మిమ్మల్ని పదేపదే ఆఫీసుల చుట్టూ మీ పనులు చేయకుండా తిప్పుకుంటున్నట్లు అంటే అలాంటి వారికి భయపడకుండా మా సమస్య ఇది అని మా దగ్గరకు వచ్చి మాము పాలన సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసుకున్నాము అన్ని ఆధారాలు కరెక్ట్ గా ఉన్న పాలన అధికారి మా పనులు పూర్తి చెయ్యడం లేదని చెప్పండి అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# గ్రామాల్లో బెల్ట్ షాపుల నుంచి అధికారులకు మామూళ్లు

ప్రజాపక్షం/ఉండవెల్లి: లైసెన్సుదారుని దుకాణం నుండి నేరుగా బెల్ట్ షాప్ యజమానులు మద్యం తీసుకొచ్చి గ్రామాల్లో వైన్స్ మాదిరిగా రెస్టారెంట్ పెట్టి అన్ని వసతులు సౌకర్యాలతో బెల్ట్ షాపుల నిర్వహణ కొనసాగుతుంది. మద్యం శాఖ ఎక్సైజ్ శాఖ అధికారులు చేతులు తడుపుతే తప్ప నిర్వహణ కొనసాగించారని, బెల్టు షాపుల నిర్వహణ నాయకులు విశ్వసనీయ సమాచారం గ్రామాల్లో విచ్చలవిడిగా విద్యార్థుల సైతం మద్యం సేవిస్తూ జీవిస్తూ జీవితాలా ను పాడు చేసుకుంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. బెల్ట్ షాపులలో ఎమ్మార్పీ రేటు కంటే 40 రూపాయలు అదనంగా సొమ్ము వసూలు చేస్తూ అమ్మకాలు నిర్వహిస్తున్నారు. పోలీస్ ఎక్సైజ్ శాఖ అధికారుల పర్యవేక్షణ అక్రమ వసూళ్ల కోసమే తప్ప పర్యవేక్షణ బాధ్యత ఉండడం లేదని విమర్శలు ఉన్నాయి. బెల్టు షాపులో ఎక్కువ వసూలు చేస్తున్నారని ప్రశ్నించిన కస్టమర్స్ ని అందరికీచ్చుకోవాలి కదా అని సమాధానం యజమానులు దగ్గర నుంచి వస్తుంది ప్రతి నెల నెల ఇవ్వకపోతు అక్రమ కేసులు మా మీద బలాయించి ఇబ్బందులు గురి చేస్తార నే బడెద ఉంది. ముందస్తుగా ఆలోచనతో గ్రామంలోని బెల్ట్ షాపుల అందరూ కలిసి నెలకు సరి పడ్డ సొము ముందుగానే చేతిలో పెట్టి పంపిస్తారు. ఇదంతా ఇల్లీగల్ బిజినెస్ అంటూ అనేక సమస్యల మధ్యన జాగ్రత్తగా వివరిస్తూ తమ వ్యాపారాన్ని నిర్వహిసుకునే పరిస్థితుల ఉన్నాయన వాపోయారు. కానీ మద్యప్రియ లకు మాత్రం ఎమ్మార్పీ రేటు కన్నా ఎక్కువ అమ్మడం వలన అధిక సొమ్ము చెల్లించి తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. వైన్స్ దుకాణాలు పోలీస్ బెల్ట్ షాపులు నిర్వహణ ప్రతి విషయంలోనే అక్రమాలు చోటు చేసుకుంటూ మద్య ప్రియలకు మాత్రం జోబిలో చిల్లిగవ్వ కూడా మిగిల్చిన పరిస్థితి ఉంది.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్

ప్రజాపక్షం/బొమ్మలరామారం : మండలంలోని సోలిపేట గ్రామానికి చెందిన వీర్ల యాదమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నవీన్ గౌడ్, పోచం రెడ్డి, మాంజి ఎంపిటిసి రామకృష్ణ, గూడెంసింహారెడ్డి, కట్ట శ్రీకాంత్ గౌడ్ ఉన్నారు.



## రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: వివాహం కావట్లేదని మనస్థాపంతో ఓ యువకుడు రైలు కిందపడి యువకుడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మిర్యాలగూడ రైల్వేస్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. రైల్వే ఏఎస్ఐ బి.సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని రాంనగర్ బందానికి చెందిన చల్లా లింగయ్య కుమారుడు చల్లా కల్యాణ్(27) స్థానికంగా నివాసం ఉంటున్నాడు. 27 ఏండ్ల వయస్సు వచ్చినా కూడా తనకు వివాహం కాకపోవడంతో కొంతకాలంగా తీవ్ర మనస్థాపంతో ఉన్నాడు. బుధవారం బంధువుల ఇంట్లో వివాహానికి హాజరైన కల్యాణ్ ఇంటికి తిరిగి వచ్చాడు. మనస్థాపంతో గురువారం తెల్లవారుజామున మిర్యాలగూడ రైల్వేస్టేషన్ పరిధిలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తండ్రి చల్లా లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆయన అన్నారు. మృత దేహానికి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు.

## నిష్పక్షపాతంగా బాధ్యతలను నిర్వహిస్తాం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: నిష్పక్షపాతంగా తమ బాధ్యతలను నిర్వహిస్తామని మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి సత్యనారాయణ, అలుగుబెల్లి భూపతిరెడ్డి అన్నారు. కోర్టు ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదులు తమపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా చేపడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి చిత్త శుద్ధితో కృషి చేస్తామన్నారు. తొలుత పహల్గం ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, ఉపాధ్యక్షుడు సుండి శ్రీనివాస్, కోశాధికారి సాయికుమార్‌యాదవ్, న్యాయవాదులు గౌరు వెంకటేశ్వర్లు, లింగంపల్లి అంజయ్య, మాలి ఉమాశంకర్‌రెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్, గోదాల వెంకటరెడ్డి, మువ్వా అరుణ్‌కుమార్, రఘురామారావు, ఇబ్రహీం, శ్రీనివాస్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి, పవన్‌కుమార్, రెడ్డిపల్లి సైదులు, ఆర్.భాస్కర్, మట్టయ్య, పరమేష్ పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడి అమానుషం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: కాశ్మీర్‌లోని పహల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అంజాద్ తీవ్రంగా ఖండించారు. మృతులకు నివాళులర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి మాట్లాడారు. కాశ్మీర్‌లో పర్యటించడానికి వెళ్లి సందర్శకులను ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన హేయమైన చర్య అని మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఈ చర్యలను ఖండించాలన్నారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం ద్వారా కాశ్మీర్‌లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. కాశ్మీర్ ప్రజలంతా ఉగ్రవాదుల దాడులకు నిరసనగా బంద్ పాటించడం మంచి పరిణామమన్నారు. మృతుల కుటుంబాలకు అందరం అండగా నిలబడాలన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు అయూబ్, కరీమున్నీసాబేగం, సమద్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలి

-ఎండ లేని సమయాల్లోనే కాంటా వేయాలి
-ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన రాష్ట్ర బృందం





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర బృందం, ఐకెపి, ప్యాక్స్, డిసిఎంఎస్, మెప్మా, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. పౌర సరఫరాల కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన రాష్ట్ర బృందం కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, నేలకొండపల్లి మండలంలో అరుణాచల రైస్‌మిల్లును తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు రికార్డును పరిశీలించి ప్రభుత్వం సూచించినవిధంగా నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోళ్లలో సీరియల్ నెంబర్ పాటించాలని, కాంటా వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశించిన రైసు మిల్లులకు తరలించాలన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున వృద్ధులను ఎవరిని కొనుగోలు కేంద్రాల వద్ద ఉంచకూడదని ఎండ లేని సమయాల్లోనే కాంటా వేయాలని రైతులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్ అందుబాటులో ఉంచాలని సూచించారు. రైసుమిల్లుల వద్ద కొనుగోలు కేంద్రం నుంచి వచ్చిన ధాన్యం త్వరిత గతిన అన్‌లోడ్ చేసి ఓపిఎంఎస్‌లో అప్‌డేట్ చేసుకోవాలని ప్రభుత్వానికి చెల్లించాల్సిన బియ్యం మే నెల వరకు చెల్లించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మంజిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు రైతుల వద్ద నుంచి 29,695 వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని జిల్లాలో 799 మంది రైతుల నుంచి 6,165 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం కొనుగోలు చేసి రూ. 3.08 కోట్లు బోనస్ రూపంలో చెల్లించామన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల డిప్యూటీ కమిషనర్ కొండలరావు, జనరల్ మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి చందన్‌కుమార్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ శ్రీలత, డిప్యూటీ తహసీల్దార్ (సిఎస్), ఖమ్మం రూరల్, నేలకొండపల్లి సిఎస్, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం..

- సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా
- ఏదులాపురం మున్సిపాలిటీలో జాతీయ ఉపాధి హామీని కొనసాగించాలి: దండి సురేష్




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఏదులాపురం మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో సర్వే చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామాని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా అన్నారు. గురువారం ఖమ్మంనరగంలోని బైపాస్‌రోడ్డులో గల గిరిప్రసాద్‌భవన్‌లో ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని సిపిఐ పార్టీ ఆధ్వరయలో సమావేశాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మౌలానా మాట్లాడుతూ...ఈ ప్రాంతంలో పేదలు గూడు లేక అవస్థలు పడుతున్నారు అంతేకాకుండా ఒకటి,రెండు గదులలో రెండు మూడు కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు. అలాగే కిరాయి ఇళ్లల్లో ఉంటూ ఆర్థిక భారంతో సతమతం అవుతున్నట్లు పేర్కొన్నారు. కావున ప్రభుత్వం ప్రకటించి విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ నిర్మించాల్సిందిగా కోరారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు దండి సురేష్ మాట్లాడుతూ...మున్సిపాలిటీ నేపథ్యంలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కోల్పోవడంతో పేద కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇందులో భాగంగా పలువురు సిపిఐ కార్యకర్తలు మాట్లాడుతూ...సిపిఐకాంగ్రెస్ పొత్తు ధర్మాన్ని కొందరు కాంగ్రెస్ నాయకులు పాటించడం లేదని సభ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, అజ్మీరా రామ్మూర్తి నాయక్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు యడ్లపల్లి శంకరయ్య, చెరుకుపల్లి భాస్కర్, పగిళ్ల వీరభద్రం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటా రామాంజనేయులు, బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, గిరిజన సంఘం నాయకులు పాల్తియా శ్రీను, ఏఐవైఎఫ్ పాలేరునియోజకవర్గ ఉపాధ్యక్షుడు మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, నేతలు, కార్యకర్తలు, యువజన సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశాంతి ఆసుపత్రికి ఐఎస్‌వో, ఎన్ఏబిహెచ్ గుర్తింపు






**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ఐఎస్‌వో, ఎన్ఏబిహెచ్ (నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఫర్ హాస్పటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రోవైడర్స్) గుర్తింపు పొందినట్లు ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ కేసోజు భరత్ బాబు గురువారం తెలిపారు. ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, నల్లగొండ, కృష్ణా జిల్లాలతో పాటు ఉమ్మడి రాష్ట్రంలోనే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందిస్తూ పేద, మధ్య తరగతి ప్రజలకు అత్యాధునీక వైద్యం తక్కువ ఖర్చుతో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తక్కువ ఫీజుతో నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్న యజమాన్యాన్ని ఐఎస్‌వో డైరెక్టర్ అభినందిస్తూ భవిష్యత్తులో కూడా అత్యుత్తమ వైద్య సేవలను అందించాలని తెలిపినట్లు భరత్‌బాబు తెలిపారు. నిజాయితీ, నిబద్ధత గల వైద్యుల పర్యవేక్షణలో నాణ్యమైన వైద్యం అందిస్తుండడంతో ప్రశాంతికి అరుదైన గౌరవం లభించిందని ఆయన తెలిపారు. ఐఎస్‌వో, ఎన్ఏబిహెచ్ గుర్తింపు పొందడం పట్ల ప్రశాంతి ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ భరత్‌బాబు తో పాటు వైద్యులకు పలువురు పుర ప్రముఖులు, వైద్యులు అభినందనలు తెలిపారు. ఆసుపత్రి వద్ద ఐఎస్‌వో గుర్తింపు లభించడంతో సంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు భాస్కర్, బసవయ్య చౌదరి, కృష్ణ ప్రసాద్, హేమంత్, రాజ్‌కుమార్, జీవన్‌కుమార్, మధుసూదన్ పాల్గొన్నారు.

# మహిళా అధికారితో పరేషాన్!

(మొదటి పేజీ తరువాయి)

సీఓ అయినా.. మిగతా ఎవరైనా సెంటర్లో నా తర్వాతనే అంటూ పెత్తనం చెల్లాయించేందుకు ఆరాటపడుతూ వస్తున్నారు.

**మెడికల్ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న వైనం:**

ఏళ్ల తరబడి మెడికల్ విభాగంలో పనిచేస్తున్న అధికారిని కి రాష్ట్ర, జిల్లా స్థాయిలో యూనియన్ పేరుతో విస్తృతమైన పరిచయాలు ఉన్నాయనీ, తనకు ఎవరైనా ఎదురు తిరిగితే వారు ఎలాగ ఉద్యోగం చేస్తారో చూస్తా అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ సెంటర్లో పనిచేస్తున్న సిఓను సైతం అక్కడి నుంచి బదిలీ చేయించేందుకు తెర వెనుక ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నట్లు వినికిడి. అందులో భాగంగానే సెంటర్లో పనిచేస్తున్న తనకు అనుకూలంగా ఉన్న వారితో నల్లగొండ పట్టణ ప్రజాప్రతినిధులతో పాటు మంత్రి పీఏ ను సైతం ఆశ్రయించి పైరవీలు సాగిస్తున్నట్లు సమాచారం. శనివారం జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పీఏను సైతం ఆమెకు అనుకూలంగా వ్యవహరిస్తున్న నోడల్ అధికారిని భర్త, కుమారుడు కలిసి పైరవి నడిపించేందుకు యత్నించగా విఫలమైనట్లు సమాచారం. వారికి సీఓ పనితీరుపై స్పష్టమైన అవగాహన ఉండడంతో ఈమె ఫిర్యాదులపై అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.

**వైట్నర్ తో రిజిస్టర్ లో సంతకాలు..**

ఇకపోతే ఏళ్ల తరబడి తనదైన శైలిలో విధులు నిర్వహించిన తీరుగానే పానగల్ సెంటర్లో కూడా అదే తీరును కొనసాగిస్తున్నట్లు సమాచారం. విధులకు రెండు, మూడు రోజులు హాజరు కాకున్నా మరునాడు వచ్చి సంతకం పెట్టుకోవడం ఆ అధికారిని నైజం. ఒకవేళ మెడికల్ ఆఫీసర్ సిఎల్ వేసినా కానీ వైట్నర్ తో సీఎల్ ను తుడిచేసి సంతకం పెట్టుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సెంటర్లో పనిచేస్తున్న ఒక ఏఎన్ఎం ప్రశ్నించిన సమయంలో నా గురించి ఏంటో తెలుసుకో నేను చెప్పినట్లు నడుచుకోవాలి లేకుంటే ఏఎన్ఎం గా ఉద్యోగం ఎలా చేస్తావో చూస్తా అంటూ సెంటర్లోనే చిటికలు వేస్తూ బెదిరించినట్లు విశ్వసినీ సమాచారం. రాష్ట్రస్థాయిలో మెడికల్ విభాగం యూనియన్లతో పనిచేసిన అనుభవం ఉందని తాను చెప్పినట్లు వినకుంటే ఇబ్బందులు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నట్లు కూడా తెలిసింది. అర్బన్ హెల్త్ సెంటర్లో పనిచేస్తున్న సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు తనకు గౌరవం ఇవ్వాలని.. రాగానే తన వద్ద చేతులు కట్టుకుని నిల్చోవాలని.. తను సెంటర్లోకి వచ్చే సమయంలో అందరూ లేచి నిలిచి ఉండాలని హుకుం జారీ చేసినట్లు సమాచారం. ఇకపోతే ఉన్నతాధికారులు సెంటర్ ను తనిఖీ చేసేందుకు వచ్చిన సమయంలో సిబ్బంది ఏఎన్ఎంలు సెంటర్లో సమస్యలను చెప్పకుండా ముందస్తుగానే అధికారులకు అన్ని తానే చెప్పి ఆమెకు వినని సిబ్బంది ఏఎన్ఎంలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. సిద్ధం చేసి జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు పానగల్ అర్బన్ హెల్త్ సెంటర్ పై దృష్టి సారించి వివాదాలకు ఫుల్ స్టాప్ పెట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# చెల్లని చెక్కు కేసులో ఆరునెలల జైలు

**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** చెల్లని చెక్కు కేసులో నిందితునికి ఆరు నెలల జైలుశిక్షతో పాటు చెక్కుకు సంబంధించిన మొత్తం ధనం చెల్లించాలని ఖమ్మం రెండవ అదనపు ప్రథమశ్రేణి న్యాయాధికారి వై. బిందుప్రియ గురువారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే... ఖమ్మం పట్టణం ద్వారకానగర్‌కు చెందిన పెంట్యాల వాసు వద్ద ఖమ్మం పట్టణం చెందిన గడ్డం ధనుంజయ 2016 డిసెంబర్ 25న ఐదు లక్షలు అప్పు తీసుకున్నాడు. అదే రోజు ప్రాంసరీ నోటు రాసిచ్చాడు. 2018న ఐదు లక్షల రూపాయలకు చెక్కు ఇవ్వగా బ్యాంకు ఖాతాలో సరిపడ నగదు లేకపోవడంతో తిరస్కరణకు గురైంది. బాధితుడు వాసు మందడపు శ్రీనివాసరావు న్యాయవాది ద్వారా కోర్టును ఆశ్రయించాడు. కోర్టులో నిందితునికి ఆరునెలల జైలుతో పాటు చెక్కుకు సంబంధించిన మొత్తం ధనాన్ని చెల్లించాలని తీర్పునిచ్చారు.

# కుక్కలదాడిలో 12గొర్రెలు మృతి

**ప్రజాపక్షం/చంద్రుగొండ:** అర్ధరాత్రి కుక్కల దాడిలో 12గొర్రెలు మృతి చెందిన ససంఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్లగా ..చంద్రుగొండ మండల పరిధిలోని రావికంపాడు గ్రామానికి చెందిన ఆసంగి పెద్దపకీర్‌కు చెందిన గొర్రెలకు ఇంటికకి దూరంగా ఉన్న దొడ్లో ఉంచగా తెల్లవారుజామున గ్రామానికి చెందిన కుక్కలగుంపు దాడి చేయగా 12గొర్రెలు మృతి చెందాయి. అదిచూసిన పెద్దపకీర్ చూసి సుమారు రూ.2లక్షలు విలువచేసే గొర్రెలు చనిపోవడంతో కన్నీరుమున్నీరయ్యారు. కుక్కలదాడిలో చనిపోయి నష్టపోయిన రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# శ్రీసిటీలో ఓ వీధికి జవాన్ పేరు నామకరణం

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని శ్రీసిటీలో అమరుడు ఎక్స్ జవాన్ భూక్య రమేష్ పేరుపై ఓ వీధికి గురువారం నామకరణం చేశారు. కుటుంబ సభ్యులు జవాన్ పేరుకై ఉన్నత స్థాయి అధికారులను కోరిన అనుమతుల మేరకు లభించాయి. ఇందులో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీసిటి చైర్మన్ గరికపాటి వెంకట్రావు, కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ భైరు హరినాథ్‌బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకట్‌రెడ్డి, నాయకులు పల్లెర్ల పాండయ్య, ఆర్మీ ఉన్నత స్థాయి అధికారులు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# నూనె గింజల సాగును ప్రోత్సహించాలి

- కలెక్టర్ జితేష్ వి పాటిల్

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో నూనెగింజల సాగును ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం నూనెగింజల మిషన్ జిల్లా స్థాయి కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 202526 ఆర్థిక సం.కు గానూ నూనెగింజలు వేరుశనగ, సన్‌ఫ్లవర్, నువ్వులు తదితరాల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో నూనెగింజల సాగు విస్తీర్ణం పెంచి అధిక దిగుబడులు సాధించి రైతులు ఆర్థికాభివృద్ధి చెందాలా వ్యవసాయాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సాగును ఇతర పంటలసాగుతో మార్పిడి చేయడం ద్వారా భూమిని కూడా సారవంతం చేయవచ్చన్నారు. దీనిపై కూడా అవగాహన కల్పించాలన్నారు. సాగుకు వ్యయం తక్కువ ఉండటంతో పాటు చీడ పీడలు ఆశించే అవకాశం చాలా తక్కువని, ఈ సాగు అన్ని విధాలా లాభదాయకం అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయాధికారి బాబూరావు, అధ్యానశాఖాధికారి కిషోర్‌బాబు, కేవికే శాస్త్రవేత్త నారాయణమ్మ, లీడ్‌బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో ఆధునిక వైద్యం మమత లక్ష్యం



**-75 సంవత్సరాల మహిళకు అరుదైన శస్త్ర చికిత్స**
**-మమత సంస్థల డైరెక్టర్ పువ్వాడ నరేన్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** తక్కువ ఖర్చుతో ఆధునిక వైద్యం అందించడమే మమత వైద్య సంస్థల లక్ష్యమని మమత వైద్య విద్యా సంస్థల డైరెక్టర్ పువ్వాడ నరేన్ తెలిపారు. 75 సంవత్సరాల మహిళకు గైనకాలజీ విభాగంలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గురువారం మమత జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డైరెక్టర్ పువ్వాడ నరేన్, డీన్ అనురాధ, సూపరింటెండెంట్ రామస్వామి, గైనకాలజీ హెచ్‌వోడి నైమిషా లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా హెచోవోడి నైమిషా మాట్లాడుతూ పది రోజుల క్రితం ఖమ్మం మమత ఆసుపత్రికి సూర్యాపేట జిల్లా రంగాపురం గ్రామానికి చెందిన 75 సంవత్సరాల పి. సుశీల కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చిందని ఆమె తెలిపారు. ఆమెకు అన్ని రకాల వైద్య పరీక్షలను నిర్వహించి అండాశయంలో కణితి (నీటి బుడగ) ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆ కణితి వల్ల ఆమె తీవ్ర కడుపునొప్పితో పాటు ఇతర అవయవాలకు కూడా ఇబ్బందులు ఏర్పడ్డాయని ఆమె తెలిపారు. ఆమెకు ఆరోగ్యశ్రీలో శస్త్ర చికిత్స నిర్వహించి సుమారు ఏడు కిలోల కణితిని తొలగించినట్లు ఆమె పూర్తిగా కోలుకుందని శుక్రవారం డిశ్చార్జ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి శస్త్ర చికిత్సలకు పెద్ద పెద్ద నగరాల్లో రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని అటువంటి వైద్యాన్ని ఆరోగ్యశ్రీలో సుశీలకు ఉచితంగా అందించినట్లు తెలిపారు. ఈ శస్త్ర చికిత్సను హెచ్‌వోడి నైమిషా, ఇందు, హర్షిక , గీత బృందం, అనస్థీషియా హెచ్‌వోడి డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ శశాంక బృందం తదితరుల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. డైరెక్టర్ పువ్వాడ నరేన్ మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం స్థాపించిన మమత వైద్య సంస్థలు ఉమ్మడి ఖమ్మంజిల్లాతో పాటు చుట్టు పక్కల జిల్లాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ ప్రజల మన్ననలు పొందిందన్నారు. మారుతున్న పరిజ్ఞానానికి అనుగుణంగా అధునాతన సౌకర్యాలు కల్పిస్తూ పేదలకు తక్కువ ఖర్చుతో అత్యాధునీక వైద్యం మమతలో అందిస్తున్నట్లు తెలిపారు. పెద్ద పెద్ద నగరాలకే పరిమితమైన ఎన్నో క్లిష్ట తరమైన శస్త్ర చికిత్సలను కూడా తక్కువ ఖర్చుతో, ఆరోగ్యశ్రీలో మమతలో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మమతలో అన్ని విభాగాలలో నిష్ణాతులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని అన్ని రకాల శస్త్ర చికిత్సలు తక్కువ ఖర్చుతో అందిస్తున్నట్లు ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి



**ప్రజాపక్షం/ మధిర :** రైతులు ప్రతి మూడు సీజన్లకోసారి భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయశాఖ ఎడిఎ విజయ చంద్ర తెలిపారు. గురువారం మండలంలోని మాటూరు క్లస్టర్ పరిధిలోని రైతులకు భూ సార పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఆరోగ్యానికి హెల్త్ చెకప్ ఎలానో మనం పంట పడించే భూమికి భూసా ర పరీక్ష కూడా అలాంటిదేనని అన్నారు. భూసార పరీక్ష వల్ల భూమిలో ఉండే పోషక విలువలు తెలుసుకోవచ్చునని, తద్వారా ఏ పంటలు వేసుకుంటే దిగుబడులు వస్తాయో తెలుసుకుని ఆ పంటను సాగు చేసే వీలవుతుందని తెలిపారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ పంట వలన కలిగే ఉపయోగాలను వివరించారు. అనంతరం డిజిటల్ గ్రీన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించి సాయిల్ హెల్త్ కార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఓ సాయి దీక్షిత్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ఎఈఓ నికిత, రైతులు, డిజిటల్ గ్రీన్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# గోడౌన్‌లను తనిఖీ చేసిన రాయల



**ప్రజాపక్షం/ మధిర :** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని గోడౌన్‌లను రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధిర మండలంలోని దెందుకూరు, బోనకల్ మండలంలోని చిరునోముల గ్రామాల్లోని గోడౌన్‌లను వారు సందర్శించారు. గోదాముల్లో ఉన్న సన్న బియ్యం నిల్వలను పరిశీలించారు. గోడౌన్‌ల సామర్థ్యంతో పాటు ఎంతమంది హామాలీలు ఉన్నారు లాంటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిరునోముల గౌడోన్ ప్రాంగణంలో నెరేడు మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెజెండ్ల సాయికుమార్, షేక్.జానిబాషా, మార్కెట్ డైరెక్టర్లు అనుమోలు వెంకటేష్, ఎర్రంశెట్టి సుబ్బారావు, షేక్. ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం

**భూ భారతి సదస్సులో డిఆర్‌వో పద్మశ్రీ**




**ప్రజాపక్షం/చింతకాని :** ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో భూ సమస్యలన్నింటినీ పరిష్కరించి భూ యజమానులు, రైతులు సంతోషంగా ఉండేలా రెవెన్యూ యంత్రాంగం కృషి చేస్తోందని డిఆర్‌వో పద్మశ్రీ తెలిపారు. చింతకాని మండలం నాగులవంచ లో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ భూములపై నెలకొన్న వివాదాలను పారదర్శకంగా పరిష్కరించేలా భూ భారతి అమలవుతుందని చెప్పారు. భూమి విలువ ఆధారంగా కలెక్టర్, ఆర్టీవో స్థాయిలో సమస్యలు పరిష్కరిస్తారని, రికార్డుల నిర్వహణ మెరుగవుతుందని తెలిపారు. ఈ మేరకు సదస్సులో రైతులు పాల్గొని తమ సమస్యలపైదరఖాస్తులు ఇవ్వాలని, సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్‌లో సంప్రదించాలని సూచించారు.తహసీల్దార్ అనంతరాజు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించి రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఏఐకేఎస్ చింతకాని మండల అధ్యక్షుడు దొబ్బల వెంగళరావు మాట్లాడుతూ ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకురావడం హర్షణీయమని అదే విధంగా భూనిర్వాసిత రైతులకు న్యాయం చేసే విధంగా సమస్యలు పరిష్కరించాలన్నారు. అదే విధంగా ప్రతి గ్రామంలో రైతు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంచు శ్రీనివాసరావు, ఏవో మానస, రైతు సంఘం జిల్లా నాయకులు ఏపూరి రవీంద్రబాబు,ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, తోటకూరి ప్రగతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, నాయకులు మడుపల్లి భాస్కర్, కిలారి మనోహర్ బాబు, నూతలపాటి వెంకటేశ్వర్లు, కంచుమర్తి రామకృష్ణ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు, ఆళ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మధిర మండలంలోని చిలుకూరు, మడుపల్లి గ్రామాల్లో మండల పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. అనంతరం రైతులకు వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ టీకాల ప్రాముఖ్యతను తెలిపారు. సన్న, చిన్నకారు పశుపోషకులు పశువుల పెంపకం ద్వారా పాడితోనే ఆర్థికంగా లబ్ధి పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్స్ రఫీఅహ్మద్, లక్ష్మణరావు, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్స్ కొండలరావు, కిరణ్, గోపాల మిత్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో సింగరాయపాలెం ఉపాధ్యాయులు



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని సింగరాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకపూడి లక్ష్మీ నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వం పిలుపు కంటే ముందుగానే బడిబాట కార్యక్రమాన్ని ప్రారంబించారు. నిన్న పాఠశాలలకు చివరి పనిదినం కాగా మరుసటిరోజునే బడిబాట కార్యక్రమం చేపట్టడం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయుల కృషి చేయడం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించడం పట్ల పలువురు గ్రామపెద్దలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చుట్టప్రక్కల ఉన్న పది గ్రామాల్లో బడిబాట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను నాలుగు టీమ్ లు గా చేసి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఉపాధ్యాయులను బృందాలుగా విభజించారు. ఉపాధ్యాయులు మాధవి, ఆర్ పద్మ, ధశరధ్, బాస్కర్‌రావులు సిద్దిక్‌నగర్, సింగరాయపాలెం, అల్లీపురం, మరో టీమ్‌లో ఉపాధ్యాయులు చంద్రమోహన్, వెంకట్రావు, సుశీలారాణి, రజనీ లు తీగలబంజర, క్రాంతినగర్ గ్రామాల్లో ప్రయివేటు పాఠశాలల విద్యార్థులను వారి తల్లితండ్రులను కలుసుకొని హైస్కూల్ లో ఉన్న సౌకార్యాల గురించి వివరించారు. పిఎం శ్రీ పథకం కింద పాఠశాలలకు అనేక నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. పాఠశాలలో సకల సౌకర్యాలను ప్రధానమంత్రిశ్రీ పథకం కింద పొందుతున్నామని తెలిపారు. ప్రతిభావంతులైన ఉపాధ్యాయుల భోధనా పద్దతులద్వారా విద్యార్థులను క్రమశిక్షణతో అనేక నైపుణ్యాలను నేర్పుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. బాలికల తల్లితండ్రులు బస్సు సౌకర్యం ఉంటే పంపుతామని సైకిల్, ఆటోల మీద పంపలేమని చెప్పారు. ప్రభుత్వం రవాణా సౌకర్యం కల్పిస్తే ప్రభుత్వ పాఠశాలలకు పంపుతామని తల్లితండ్రులు తెలిపారు. ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో వేచిచూడాలి మరి.

# ఇంటర్ విద్యార్థులకు సన్మానం



**ప్రజాపక్షం/అశ్వారావుపేట :** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియేట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం చేశారు. అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామానికి చెందిన జుజ్జురి సాయిపద్మ ఎంపిసి ద్వితీయ సంవత్సరం నందు 987/1000 మార్కులు సాధించగా, బొల్లుకొండ లీలావరప్రసాద్ ప్రథమ సంవత్సరం సిఇసి నందు 477/500 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు మరింత ముందుకు సాగాలని, పట్టుదలతో చదివి మంచి ఉత్తీర్ణత సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్‌లో మరెన్నో విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీమకుర్తి శ్రీను, కొత్తపల్లి సీతారాములు, బొల్లుకొండ చెన్నారావు, పల్లెల రామలక్ష్మయ్య, బొడ్డు సత్తిబాబు, కోసూరి నాగు, తరుణ్, సిద్దెల రాము, పానుగంటి చెన్నకేశవులు, శ్రీను పాల్గొన్నారు.

# పహల్గాం మృతులకు ఘన నివాళి



**ప్రజాపక్షం/ అశ్వారావుపేటః** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు నివాళులర్పించారు. గురువారం కళాశాల నుండి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదుల దాడిని ఖండించారు. ఇలాంటి సంఘటనలు జరగటం ఎంతో బాధాకరమని, ప్రతిఒక్కరూ ఉగ్రవాదుల దాడులను ఖండించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదుల దాడులను నియంత్రించి బాధిత కుటుంబాలను న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎఓ రాఘవరావు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, అనూష, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.